ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us &
Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 119 శుక్రవారం 2-05-2025 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

సమ్మె ఆలోచన విరమించుకోండి

- ఆర్టీసీ ఇప్పుడిప్పుడే గట్టెక్కుతోంది - సంస్థను కాపాడుకునే బాధ్యత మనదే

- గత అప్పులకు వడ్డీల కోసం అప్పులు చేస్తున్నాం - మేడే ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మే1: ఆర్టీసీ కార్మికులు సమ్మె ఆలోచన వీడండని మే డే వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసీ లాభాల బాటలో పయనిస్తోంది.. ఇది మీ సంస్థ.. దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఆర్టీసీ కార్మికులపైనే ఉంది అన్నారు. గత పదేళ్లలో విధ్వంసం జరిగింది.. రాష్ట్రంలో ఆర్థిక దోపిడీ కొనసాగిందన్నారు. ఆర్టీసీ కార్మికులు పంతాలు, పట్టింపులకు పోకండి.. ఏదైనా సమస్య ఉంటే మంత్రిగారితో చర్చించండి.. వచ్చే ఆదాయమంతా మీ చేతిలో పెడతాం.. ఎలా ఖర్చు చేద్దామో మీరే సూచన చేయండి అన్నారు. అణాపైసా కూడా నేను ఇంటికి తీసుకెళ్లేది లేదు.. మీ కోసమే ఖర్చు చేస్తాం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. అందుకే ఒకసారి ఆలోచించండి అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన మేడే వేడుకల్లో సిఎం పాల్గొని ప్రసంగించారు. కష్టమైనా, నిష్ఠూరమైన ఉన్నది ఉన్నట్టు- చెప్పాల్సిన బాధ్యత నాపై ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. సమ్మె పోటు- రాష్ట్రానికి నష్టం చేస్తుంది.. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది.. మరో ఏడాదిలో కొంత కుదురుకుంటుంది.. పదేళ్లు ఏం చేయని వాళ్లు వచ్చి చెబితే వాళ్ల వలలో పడొద్దు.. వారి విషపు చూపుల్లో చిక్కుకోవద్దు అని సూచించారు. ఆర్టీసీ కార్మికులు నన్ను నమ్మండి.. నమ్ముకున్న మీకు అండగా ఉంటాను అని చెప్పుకొచ్చారు. వారానికి ఒకరోజు సెలవు.. కార్మికుల పోరాట ఫలితమే అన్నారు. ఇక, తెలంగాణలో ఆర్థిక మాంద్యం తక్కువ ఉందన్నారు. సింగరేణిలో ఔట్ సోర్సింగ్ కార్మికులకు మొదటి సారి మనమే బోనస్ ఇచ్చాం.. సింగరేణిని పదేళ్లు నిర్వీర్యం చేశారు .. కారుణ్య నియామకాలు సరళీకృతం చేశాం.. ఒక కుటుంబమే 7 లక్షల కోట్లు అప్పు చేసిందని ఆరోపించారు. కార్మికుల పట్ల ఎప్పుడైనా అనుకూలంగా మాట్లాడారా వాళ్ళు.. లక్ష రెండు వేల కోట్లు కాళేశ్వరం కాంట్రాక్టర్లకు ఇచ్చాడు..

ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా భారత్

వేవ్స్ సదస్సు ప్రారంభంలో ప్రధాని మోడీ

హాజరైన చిత్రరంగ ప్రముఖులు

ముంబయి,మే1: భారత్ ఎంటర్‌టైన్ మెంట్ హబ్‌గా మారుతుందని భారత్ ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. ముంబయిలో జరుగుతున్న వేవ్స్ సమ్మిట్ ను మోడీ ప్రారంభించారు. వేవ్స్ సదస్సుకు సినీ ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సృజనాత్మక హబ్ గా తయారై కొత్త అవకాశాలు అందిపుచ్చుకోవాలన్నారు. సంప్రదాయ, నవతరాలను సమన్వయం చేయాలని సూచించారు. మనదేశంలో 1913 లో తొలి చిత్రం రాజా హరిశ్చంద్ర విడుదలైందన్నారు. గేమింగ్ రంగంలో యువతకు అనేక అవకాశాలు ఉన్నాయని చెప్పారు. 50 దేశాల గాయకులు కలిసి వైష్ణవ జనతో గీతం ఆలపించారని పేర్కొన్నారు. ప్రతిభ, సృజనాత్మకతల ఎకో సిస్టమ్ ను అభివృద్ధి చేయాలని నరేంద్ర మోడీ స్పష్టం చేశారు.నాలుగు రోజులపాటు- ప్రతిష్ఠాత్మకంగా వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంట్టంల్గ÷న్మెంట్ సమ్మిట్ -వేవ్స్ జరగనుండగా, ముంబై వేదికగా జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో అట్టహాసంగా ప్రారంభమైంది. 'కనెక్టింగ్ క్రియేటర్స్.. కనెక్టింగ్ కంట్రీ-స్' అనే ట్యాగ్ లైన్ తో ఈ వేవ్స్ సమ్మిట్ ను నిర్వహిస్తుంది. ఇది మీడియా, వినోద పరిశ్రమలను ఒకచోట చేర్చే నాలుగు రోజుల కార్యక్రమం కాగా, ఆ కార్యక్రమానికి మీడియా, వినోద రంగానికి చెందిన సీఈఓలు, పరిశ్రమలకి చెందిన ప్రముఖులు హాజరు కానున్నారు.

ఈ దేశ మూల వాసులైన ఆదివాసీ తెగల అస్తిత్వం,5వ షెడ్యూల్ లోని భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, ఆదివాసీ చట్టాల అమలు,సంస్కృతి పరిరక్షణ కోసం గత 8 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ప్రయాణం మొదలు పెట్టి, 5 రాష్ట్రాల్లోని ఆదివాసీ తెగల ఐక్యత కోసం, ప్రజాస్వామ్యయుత పోరాటం కోసం, ఆదివాసి సాంస్కృతిక చైతన్యమే పోరాట రూపంగా ఎంచుకున్న ఆదివాసి 9 తెగల సమన్వయకర్త, కోయ పున్నెం ధర్మం ప్రచారక్, చుంచు రామకృష్ణ డి ఇ , ట్రాన్స్ కో తో తొలి సమయం ఎడిటర్ వి. అయోధ్య రామయ్య "ముఖాముఖి కార్యక్రమం"

కోయ పున్నెం ధర్మప్రచారక్, ఆదివాసీ 9 తెగల సమన్వయకర్త

"చుంచు రామకృష్ణ డిఇతో తొలి సమయం ముఖాముఖి"

చుంచు రామకృష్ణ

తొలి సమయం: బాల్యం, విద్యార్థి దశ, ఉస్మానియా యూనివర్సిటీ కాలం నాటి అనుభవాలు ఏమిటి? ఎలా ఉన్నాయి.

చుంచు రామకృష్ణ: బాల్యంలో నేను పుట్టిన కులం పేరు ,పుట్టిన ఊరు , దాద నానమ్మ, తాత అమ్మమ్మ, దగ్గరి రక్త సంబంధీకులు తప్ప పెద్దగా పుట్టిన జాతి సంస్కృతి సంప్రదాయాల గురించి అవగాహన లేదు, ఇంటర్ మీడియట్ కాలంలో మాత్రం మా కోయల (దొరసుట్టపోల్లం అని మా అమ్మమ్మ చెప్పేది) గట్టు, గోత్రం, జాతి ఇలవేల్పు సమ్మక్క , ఇంటి వేల్పు ఎర్రమారి(ముసలమ్మ) తప్ప, ఆదివాసి తెగలు ఎన్ని, వాటి సంస్కృతి ఏమిటి అని , పెద్దగా అవగాహన లేని పరిస్థితి ఆనాడు.

తొలి సమయం : విద్యార్థి ఉద్యమాల్లో, ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీ అనుభవాలు ఏమిటి?

చుంచు రామకృష్ణ : ఖమ్మం జిల్లా సత్తుపల్లి లో ప్రాథమిక విద్యాభ్యాసం, అనంతరం ఖమ్మంలో ఇంటర్మీడియట్ ఆడుతూ పాడుతూ చదివిన అనంతరం, ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువుతున్నపుడు నాకు కొంత సామాజిక అవగాహన వచ్చింది. ముఖ్యంగా జాతీయవాద భావజాలం వైపు ఆకర్షణకు అయ్యాను. అదే సమయంలో ఉస్మానియా జాతీయ వాద విద్యార్థి సంఘ నాయకులతో కలిసి పని చేయడం వల్ల ఒక క్రమశిక్షణ, సైద్ధాంతికంగా ఒక లక్ష్యం కోసం ఎలా పోరాడాలి అని ఒక ఆలోచన కలిగి తుపాకి AK 47 కంటే కలమే గొప్పదని భావించి ఆనాడే RK 76 గా మార్పు సంభవించింది.

తొలి సమయం : ఉస్మానియా యూనివర్సిటీలో , మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఏమైనా స్ఫూర్తిని పొందారా..

చుంచు రామకృష్ణ: నేను చదువుకున్న, విద్యార్థి ఉద్యమ ఓనమాలు నేర్చుకున్న ఉస్మానియా యూనివర్సిటీ ప్రత్యేక తెలంగాణ సాధన ఉద్యమానికి ఉద్యమం కేంద్రంగా పనిచేయడం చూసి, నేను పనిచేస్తున్న విద్యుత్ శాఖ ట్రాన్స్ కో లో మలి దశ ఉద్యమం లో మొదటిగా వరంగల్ కేంద్రంగా విద్యుత్ జాక్ ఏర్పాటు చేయడంలో భాగస్వామ్యం కావడం, ఆ తరువాత దాన్ని రాష్ట్ర స్థాయి టీ జాక్ గా నిర్మాణం చేయడంలో, ఆనాటి విద్యుత్ రంగ నిపుణులు రఘు గారి నాయకత్వంలో రాష్ట్ర సాధన ఉద్యమంలో పెద్ద ఎత్తున నిరంతర ఉద్యమాలు చేయడం , మరో పక్క పార్టీల రాజకీయం పోరాటం, సబ్బండ వర్గాల సాంస్కృతిక పోరాటం ద్వారా 2014 లో తెలంగాణ రాష్ట్ర వచ్చిన విషయం అందరికీ తెలుసు. ముఖ్యంగా మన తెలంగాణ రాష్ట్రం రావడానికి సాంస్కృతిక ఉద్యమ రూపం తెలంగాణ సాధనలో ఒక ముఖ్యభూమిక పోషించింది. తెలంగాణ సమాజాన్ని ఆట పాటలు,ధూమ్ ధాం ప్రదర్శనలు, సంప్రదాయ బతుకమ్మ పండుగల ప్రదర్శనలతో తెలంగాణ సమాజంలోని అన్ని వర్గాలను, కులాలను,మతాలను ఒక్కటి చేసి , రాష్ట్ర సాధనకు దారి సుగమం అయింది. ఆ సాంస్కృతిక ఉద్యమ రూపమే , నా జాతి కోసం చేయబోయే పోరాటం కోసం నా మదిలో ఒక స్ఫూర్తిని పాదు కొల్పింది.అదే స్ఫూర్తితో నేను నా జాతి ఆదివాసీ అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి, ఆదివాసి తెగల సాంస్కృతిక చైతన్యమే గీటు రాయి అనుకుంటున్నాను

తొలి సమయం: మలి దశ తెలంగాణా ఉద్యమం అనుభవాలు మీకేమి. నేర్పాయి

చుంచు రామకృష్ణ : ఒక న్యాయమైన, ధర్మమైన సమస్య పరిష్కారం కోసం మడమ తిప్పకుండా నిస్వార్థంగా లక్ష్యం కోసం పనిచేస్తే సాధ్యం కానిది ఏదీ ఉండదు అనే తెలంగాణ ఉద్యమమే నాకు ప్రేరణగా నిలిచింది, దాని స్ఫూర్తితోనే గత 8 ఏళ్లుగా కొనసాగుతున్నాను.

తొలి సమయం:..తెలంగాణ ఉద్యమంలో పొందిన ప్రేరణ ఆదివాసీ తెగల ఆస్తిత్వం, సంక్షేమం కోసం ఒక విద్యుత్ అధికారిగా మీకు ఎలా సాధ్యం అవుతుంది, అంతటి దీక్షా,దక్షతలు మీకు సాధ్యమేనా!

చుంచు రామకృష్ణ : 9 డిసెంబర్ 2017 సరూర్ నగర్, హైదరాబాద్ లో లక్షలాది ఆదివాసి 9 తెగల ప్రజలను మొదటి సారి ఒక మహా ర్యాలీ లో రాష్ట్ర రాజధాని నడిబొడ్డున చూసాను. ఆదివాసీలు కోల్పోతున్న హక్కులు, చట్టాల అమలు , జాతి ఆస్తిత్వం గురించి ప్రత్యక్షంగా ఆదివాసీ ఉద్యమ కారులు, మేధావుల మాటలు విన్నాను. అయితే 1969 లో మొదలైన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం 6 దశబ్దాలుగా సాగింది, చివరకు సమైక్యవాదుల చెర నుండి సబ్బండ వర్గాల పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేసుకున్నాం. అదే స్ఫూర్తి తో నా జాతిని జాగృతి చెయ్యాలి అనే ఆలోచనకు అంకురార్పణ ఆ రోజే జరిగింది..

తొలి సమయం: 2017 డిసెంబర్ 9 సరూర్ నగర్ ఆదివాసి మహాసభ లో పాల్గొని స్ఫూర్తిని పొందాక, మీ జాతి కోసం చేసిన మొదటి కార్యక్రమం ఏమిటి?

చుంచు రామకృష్ణ : అన్ని డిపార్ట్మెంట్ ఆదివాసీ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల సమన్వయంతో ఉత్తరాది రాష్ట్రాల నుండి వలస వచ్చి, చట్ట బద్ధత లేకుండా రిజర్వేషన్ ఫలాలను అనుభవించడాన్ని అరికట్టాలని , సుప్రీంకోర్టులో 2018 లో ఆధార్ సొసైటీ ద్వారా న్యాయం పోరాటం మొదలుపెట్టి, ఆనాటి ఉద్యమ నాయకుడు, ఆదిలాబాద్ బీజేపీ ఎంపీ సోయం బాపురావు దాదా ఆధ్వర్యంలో 9 డిసెంబర్ 2019న ఢిల్లీ రాంలీలా మైదానంలో లక్షలాది మంది ఆదివాసులతో ప్రజా పోరాటం విజయ వంతం చేయడం కోసం, దాదాపు 2 నెలలకు పైగా రాష్ట్రంలోని అన్ని ఆదివాసీ తెగల ప్రాంతాలను జోడాయాత్ర ద్వారా తిరిగి, తదనంతరం దేశ ప్రధాని మోడీ గారిని, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారిని, హోం మంత్రి , సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి రాజకీయ పోరాటంలో కూడా భాగస్వామ్యం కావడం జరిగింది.

తొలి సమయం: ఆదివాసీల ఐక్యత కోసం మీరు ఎలాంటి ఉద్యమ రూపాన్ని ఎన్నుకున్నారు? ఆ రూపం ద్వారా ఆదివాసీలను ప్రభావితం చేశారా?

చుంచు రామకృష్ణ: నిద్ర హారాలు లేకుండా, ఒక పక్క విద్యుత్ అధికారిగా పనిచేస్తూ.. ఏ కొద్ది సమయం దొరికినా, కుటుంబం ,పిల్లలతో హాయిగా గడుపడాన్ని తృణ ప్రయంగా భావించాను, సెలవులు అయిపోతున్న, ఉన్న సాలరీ సెలవుల కోసం కట్ అయిపోతున్నా కాని, ఆదివాసీల అస్తిత్వమే, సంక్షేమమే ధ్యాస, శ్వాసగా గత 8 ఏళ్లుగా పనిచేస్తున్నాను. రాష్ట్రంలోని అన్ని ఆదివాసి ప్రాంతాలను అటు అశ్వారావుపేట నుండి ఆదిలాబాద్ ,ఇటు భద్రాద్రి నుండి నల్లమల వరకు గల తొమ్మిది ఆదివాసి తెగలను సమన్వయం చేసుకుంటూ ప్రతి సెలవు, ప్రత్యేక సెలవు రోజుల్లో సుడిగాలి పర్యటన చేస్తున్నాను. ఆదివాసి తెగల సంస్కృతి మరియు దేవతల క్షేత్రాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ మరింత అదనపు శక్తిని కూడగట్టుకుని, మనసా, వాచా, కర్మనా అదే తోవ్వలో పయనిస్తూ, అంతిమంగా సూర్య చంద్రులు ఉన్నంత వరకు నా ప్రతి అడుగు నా జాతి ఆస్తిత్వం కోసమే పయనిస్తుండటం వల్ల 9 ఆదివాసీ తెగల ప్రజలలో ఒక ప్రత్యేక మైన గుర్తింపు పొందగలిగాను.నా నిస్వార్థ సేవ ను వారు గుర్తించగలిగారు.

తొలి సమయం : సాంస్కృతికంగా ఆదివాసి తెగలను ఐక్యం చేయాలనే లక్ష్యంతో మీరు ఎంచుకున్న ఈ మార్గంతో ఆదివాసీ 9 తెగల సమన్వయం ద్వారా మీ జర్నీలోని ముఖ్యమైన అంశాలు ఏమిటి?

చుంచు రామకృష్ణ: పాపికొండల కొండరెడ్డి ప్రజలు, నల్లమల చెంచుల పరామర్శతో మొదలైన నా జర్నీ లేదా సాంస్కృతిక చైతన్య పోరాటం, సమ్మక్క తల్లి అనుగ్రహంతో 108 కోయతుర్ ఇంటి వేల్పుల గద్దెల ప్రత్యక్ష దర్శనంతో చిరుమల్ల కేంద్రంగా ఫిబ్రవరి 2023లో మొదటిసారి

ఎడిటర్ :వి అయోధ్య రామయ్య

వాస్తవమే!గమ్యం గమనం!!

కోయత్తుర్ తెగ ఇంటి వేల్పుల సమ్మేళనం, దాదాపు 124 పైగా చత్తీస్గడ్ ,ఒడిస్సా ,ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన ఆనల్ పెన్ పడగ డాలు గుడ్డల వెదురు కర్రలతో నిర్వహించడం జరిగింది. నా లక్ష్యం నేను పుట్టిన జాతి సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం, కనుమరుగవుతున్న ఆదివాసి తెగల జాతుల కోసం పోరాడాలని అదే తన జీవిత లక్ష్యం గమ్యం అనే దృఢత్వం నాలో బీజాలు పడడానికి కారణం సరూర్ నగర్ 2017 లో ఆదివాసి లక్షలాది మందితో జరిగిన ర్యాలీ..

తొలి సమయం: ఇప్పటివరకు ఎన్ని రాష్ట్రాల్లోని ఆదివాసీ తెగల దేవతల క్షేత్రాలను దర్శించారు . ఏ కార్యక్రమాలు వారిని ఏకం చేస్తాయని మీరు గ్రహించారు.

చుంచు రామకృష్ణ: తెలంగాణ రాష్ట్రం దాటి గత ఐదు సంవత్సరాలలో కోయతుర్ వేల్పుల గద్దెలతో పాటు, గొండ్వానా రాజ్య నలుదిక్కు శక్తి కేంద్రాలైన తూర్పున ఒడిశాలోని మన్నెంకొండ ముత్యాలమ్మ, ఉత్తరాన ఛత్తీస్గఢ్ లోని దంతేవాడ దంతేశ్వరి, దక్షిణాన మన తెలంగాణాలోని మేడారం సమ్మక్క , పడమర ఆదిలాబాద్, మహారాష్ట్ర సరిహద్దు లోని కోట పరందోల్ రాయితడి జంగు భాయి మాతల దర్శనం చేసుకున్నాను. అదే విధంగా ఈ మధ్యనే నా జాతి మొదట ఆవిర్భవించి, ఆదివాసీ ధర్మ గురు శ్రీ పహాండి పారీ కుపార్ లింగో బోధించిన కోయ పున్నెం ధర్మ మార్గంలో ప్రయాణం మొదలుపెట్టిన ఆధ్యాత్మిక క్షేత్రం కచార్గడ్ గుహల సందర్శన చేసాను. వీటన్నింటినీ దర్శించిన తర్వాత ఆధ్యాత్మికత కార్యక్రమాల ద్వారానే ఆదివాసీ తెగలు ఐక్యత సాధిస్తామని నమ్మి, ఈ మార్గంలో ప్రయాణిస్తున్న పెద్దలతో కలిసి,ఆ దిశగా జాతిని జాగృతం చేస్తున్నాను.

తొలి సమయం: నీ ప్రయాణం మొత్తంగా ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. ఇంత పెద్ద సంకల్పాన్ని వ్యక్తిగతంగా చేయడం సాధ్యం కాదు, కనుక ఆదివాసి అస్తిత్వం మనుగడ సంక్షేమం కోసం సాంస్కృతిక ఉద్యమ రూపాన్ని కొనసాగించడానికి, వ్యవస్థగత కార్యాచరణ కోసం ఏమైనా నిర్ణయం చేసారా..

చుంచు రామకృష్ణ : అవును దాని కోసం ఒక ప్రణాళిక సిద్ధం చేశాను .నాలుగు దిక్కులుగా ఉన్న ఆదివాసి సంస్కృతి సంప్రదాయాలు, ఆధ్యాత్మిక రూపాలు. జాతరలను ప్రత్యక్షంగా చూశాను. ఇంత గొప్ప సంస్కృతి సంప్రదాయాలు ప్రాచీన ప్రకృతి పూజా విధానం కలిగిన ఆదివాసి తెగల కోయతుర్ పున్నెం ధర్మ ప్రచారం మరియు 5 వ షెడ్యూల్ రాష్ట్రాల్లోని మిగిలిన ఆదివాసి తెగల దేవతల క్షేత్రాల అభివృద్ధి ద్వారా ట్రైబల్ టూరిజం పెరుగుతుందని తద్వారా నిరుద్యోగ ఆదివాసీ యువతకు, స్వయం సహాయక మహిళా సంఘాలకు ఉపాధి లభిస్తుందని ఇప్పటికే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలకు "ఆదివాసి ధార్మిక పరిషత్తు" ఏర్పాటు ఆవశ్యకత గురించి వినతి పత్రాలు అందజేయడం జరిగింది. ఆదివాసీ ధార్మిక పరిషత్ లేదా ఆదివాసీ తెగల సాంస్కృతిక వికాస కేంద్రాలు ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసే దిశగా బలమైన ప్రయత్నం ఆదివాసీ 9 తెగల పెద్దలను, రాజకీయ నాయకులను కలుపుకుని చేస్తున్నాము.

తొలి సమయం: ఆదివాసీలు పోషక ఆహార పదార్థాలు లేక పోవడం వలన వ్యాధుల బారిన పడుతున్నారు , కొన్ని తెగలు చనిపోతూ.. అంతరించి పోయే దశలో ఉన్నారు, అటువైపు కూడా మీరు ఆహారం, ఆరోగ్యం అనే కార్యక్రమం చేస్తున్నారు వివరణ ఇవ్వగలరు

చుంచు రామకృష్ణ : ఆదివాసీల అస్తిత్వం , అభివృద్ధి కోసం ఆధ్యాత్మిక క్రమశిక్షణతో పాటు, ఆహారం కూడా ప్రధానమైనది అని భావించి, ఈ మధ్య చిరు ధాన్యాల వల్ల ఎంతో పౌష్టికాహారం లభిస్తుందని, వీటిని పూర్వం ఎక్కువగా ఆదివాసీలు స్వీకరించడం వల్లనే అనేక ఆరోగ్య సమస్యలకు ముఖ్యంగా షుగర్, బీపీ,గుండెపోటు,కీళ్ల వాతం లాంటి వాటికి దూరంగా జీవించే వారు అనే విషయం గ్రహించి, రక్త హీనత సమస్య నివారించే విప్ప లడ్డు తో పాటు, జొన్న,అవిసె,రాగి,నువ్వుల లడ్డూలను సరియైన పౌష్టికాహారం అందని ఆదివాసీల పిల్లలకు,మహిళలకు,వృద్ధులకు అందించాలనే సంకల్పంతో వాటిని ఆదివాసీ మహిళా శక్తి బృంద సభ్యురాల్లతో తయారు చేస్తూ మారుమూల ఆదివాసీ గుడేల ప్రజలకు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. దీనిని పెద్ద ఎత్తున నిర్వహించడానికి దాతల సహకారం తీసుకోవాలని ఆలోచించి, ఈ చిరు ధాన్యాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని విరాళం అందించే ఉద్యోగ కుటుంబ సభ్యులకు 5 రకాల లడ్డూలు ఇవ్వడమే కాకుండా, వారి తరపున 5 గురు ఆదివాసీ బిడ్డలకు కూడా ఈ 5 రకాల లడ్డూలను అందించే కార్యక్రమాన్ని చేపట్టి ముందుగా నేను పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగస్తులను భాగస్వామ్యం చేసుకుని ముందుకు పోవడం జరుగుతుంది.

తొలి సమయం: చివరిగా ఒక ప్రశ్న, మీ ఆదివాసీ తెగల నుండి అనేక మంది రాజకీయ నాయకులు వివిధ పార్టీల నుండి చట్టసభల్లో ప్రాతినిధ్యం వహిస్తున్నారు, గవర్నర్, రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవుల్లో కూడా ఆదివాసీలకు గుర్తింపు ఇస్తున్నారు కదా, మరి మీ తెగల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం, అస్తిత్వం కోసం వారు ఏమీ చేయలేకపోతున్నారా ?

చుంచు రామకృష్ణ: వాస్తవమే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి నేటి వరకు 7దశాబ్దాల్లో అనేక వందల మంది ఆదివాసీ రాజకీయ నాయకులు చట్టసభల్లో ప్రవేశిస్తున్నారు, మంత్రులుగా పనిచేస్తున్నారు. కానీ ఇక్కడ సమస్య ఏమిటంటే ఇన్ని దశాబ్దాలు గడిచినా మాకు రాజ్యాంగం ప్రకారం దక్కవలసిన ప్రయోజనాలు, రిజర్వేషన్ ఫలాలు దక్కపోగా, అడవిపై ఆధారపడి జీవించే మమ్మల్ని మావోయిస్ట్ పేరుతో పొగ బెట్టి అడవులనుండి నిర్దాక్షిణ్యంగా సాగనంపుతున్నారు. చివరికి మేము పూజించుకునే సంస్కృతిని కూడా అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం. ఐతే ఇవే పార్టీలు, పాలకులు ఆదివాసీ ఆడబిడ్డలను గుర్తించి రాజకీయంగా ఉన్నత పదవులు ఇవ్వడం సంతోషకరం. కానీ ఎందుకు ఇవే పార్టీలు, పాలకులు ఆదివాసీ తెగల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం ఆలోచన చేయడం లేదు.చిన్న వయసులో విప్లవ భావజాలం వైపు ఆకర్షితమై, తదనంతరం ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు అనుగుణంగా రాజకీయాల్లో చేరి తెలంగాణ రాష్ట్రంలో మొట్ట మొదటి కోయ తెగ ఆడబిడ్డ శ్రీమతి దనసరి సీతక్క మంత్రి గా వున్నా, ఛత్తీస్గఢ్ నుండి మొట్ట మొదటి గోండు తెగ ఆడబిడ్డ ఉయికే అనసూయ గవర్నర్ గా వున్నా, ఒడిస్సా సంతాల్ తెగ నుండి మొట్ట మొదటి సారిగా దేశ అత్యున్నత స్థాయి రాష్ట్రపతి గా శ్రీమతి ద్రౌపదీ ముర్ము గారు ఉన్నా ఎందుకు ఈ దేశ మూల వాసులైన ఆదివాసీ తెగల సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు రాష్ట్ర, కేంద్ర పాలకులు, రాజకీయ పార్టీలు ఆలోచించడం లేదు అని మదనపడుతూనే , ప్రతి ఆదివాసీ ఈ దేశ మూల వాసుల సంస్కృతి పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నారు.

ప్రకృతిని, ప్రకృతిలోని పంచభూతాలను, సప్త గుణాలు(7), పంచ భూతాలు(5), అనంత శక్తి కలిగిన నిర్గుణాకారుడు(0) కి ప్రతి రూపంగా సూర్యుడు,భూమి,తల్లి, తండ్రులు, గురువే దైవంగా ఆ పరమేశ్వరుని, అర్ధ నారీశ్వరున్ని, పెర్సపెన్ పేరుతో రాతి లింగాన్ని పూజించే, జగన్మాత జగత్ శక్తి స్వరూపిణి ని దాయి కాళీ కంకళిని దీపం జ్యోతి రూపంలో పూజించే , ఈ మానవ జన్మకు కారణమైన పితృ దేవతలను మరువకుండా , వారిని అనల్ పెన్ పడగ డాలు గుడ్డలు, బరాలతో ఆరాధించే గొప్ప సంస్కృతిని అర్థం చేసుకోకుండా, సృష్టిలోని అన్ని మత సిద్ధాంతాలకు మూలమైన ఆదివాసీ తత్వాన్ని గౌరవించకుండా ముందుకు పోతే మానవాళి జీవించడానికి అవసరమైన ప్రకృతి నాశనం కావడమే కాకుండా ప్రకృతి విధ్వంసాలకు గురి కాక తప్పదు.

అదేవిధంగా ఒక నాడు ఆదివాసీ తెగల ప్రజలు అడవిలో సేకరించే చిరు ధాన్యాలతో (జొన్న, కొర్ర,రాగి, ఊదలు,అరికెలు, సామలు)కూడిన పౌష్టిక ఆహారం, విప్ప,తునికి,పాల, ముర్రి పండ్లు, ఎల్లేరు,చెన్నంగి దుంపలు , బొద్ది, గలిజేరు, తుంటి, చెంచల చింతాకు వంటి ఆకు కూరలు నేడు మళ్లీ తిరిగి నాగరిక సమాజం ఆరోగ్యం కోసం స్వీకరించడాన్ని ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలి. ఈ దేశంలో ఆధ్యాత్మిక క్రమశిక్షణకు మూలం, ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారాన్ని అందించడంలో మూలం ఆదివాసీ తెగలే అనే సత్యాన్ని గ్రహించి అటువంటి ఆదివాసీ తెగలను కాపాడాల్సిన బాధ్యత పార్టీలు,పాలకులు, అధికారులు,మేధావులు,పాత్రికేయులు ప్రతి ఒక్కరిపై ఉంది. సర్వేజనా సుఖినోభవంతు అనే సిద్ధాంతమే ఆదివాసీ తత్వం. మానవ సేవే మాధవ సేవ అంటూ ప్రతి ఒక్కరికి సేవ, సేవ చేస్తూ జీవించడమే అసలైన ప్రకృతి పూజా విధానం.

తొర్రూరు పట్టణంలో మేడే వేడుకలు

ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ర్యాలీ, జెండా ఆవిష్కరణ - కార్మికుల హక్కులకు కాంగ్రెస్ పార్టీ అండ

తొలి సమయం తొర్రూరు మే 01

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం కార్మికుల దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో గురువారం తొర్రూరు పట్టణంలో మేడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి..ఈ సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుండి కూరగాయల మార్కెట్ వరకు డప్పు చప్పులతో, టపకాయలను కాలుస్తూ, భారీ ర్యాలీ నిర్వహించారు. కార్మికులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని కార్మికులు దేశానికి కదలికైన శక్తి శ్రమకు గౌరవం ఇవ్వాలి వంటి నినాదాలతో ర్యాలీని ప్రబలంగా ముందుకు నడిపారు. అనంతరం మార్కెట్ ప్రాంతంలో కార్మికులు జెండా ఆవిష్కరణ చేసి, మేడే పతాకాన్ని ఎగురవేశారు..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.కార్మికుల హక్కుల పరిరక్షణ, వారికి సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. తగిన గౌరవం లభించాలి. వృద్ధి లక్ష్యాల్లో కార్మికుల పాత్ర ఎనలేనిది అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గానికి తగిన ప్రాధాన్యం ఇస్తుందని వారి సమస్యలకు అండగా ఉంటామని పేర్కొన్నారు..కార్మికులు దేశ నిర్మాణంలో మేలిమి కఠిన శ్రమతో తమ వంతు పాత్రను నిబద్ధతతో పోషిస్తున్నారు. అయితే, ఈ రోజుల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగిన వేతనాలు, భద్రత, న్యాయమైన ఉద్యోగ ప్రమాణాలు ఇవ్వడం మా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలుస్తుంది. కార్మికుల హక్కులు కాపాడేందుకు ప్రతి స్థాయిలో పోరాడతాం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో పట్టణ, మండల, అధ్యక్షులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నేతలు, వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం అంతటా ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది..

కులగణనలో దేశానికి తెలంగాణ దిక్సూచి

కులగణనలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శం - రాహుల్ గాంధీ, సోనియా గాంధీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు

పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి

బచ్చన్నపేట మే 1 తొలి సమయం న్యూస్

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలంటూ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ లు చాలా కాలంగా డిమాండ్ చేయడం జరిగింది . ఎట్టకేలకు ఇవాళ జరిగిన క్యాబినెట్ భేటీలో కాంగ్రెస్ డిమాండ్ కు ఓకే చెప్పింది మోడీ సర్కార్.దేశవ్యాప్తంగా కులగణనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. తెలంగాణ ప్రభుత్వం ఒత్తిడితోనే కేంద్ర ప్రభుత్వం కులగననకు అంగీకారం తెలిపిందని కులగణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఈ సర్వే యావత్ భారతావనికిదిక్సూచిగానిలిచిందన్నారు.రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపట్టిన కులగణన ఆధారంగా బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేసిందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం చేసిన కుల గణన ఆధారంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం చేసే జనాభా లెక్కల్లో కుల గణన చేస్తామని పేర్కొనడం సంతోషంగా ఉందన్నారు. ఇది ఒక్క విప్లవాత్మకమైన చర్యగా తాను అభివర్ణిస్తున్నట్టు చెప్పారు. దీని ద్వారా సామాజిక రుగ్మతలు తొలగి అందరికీ సామాజిక న్యాయం జరుగుతుందని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు. 2025లో జనాభా లెక్కలతో పాటు కులగణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ చేసిన డిమాండ్ తో కేంద్రం నిర్ణయించింది . క్యాబినెట్ భేటీ అనంతరం కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ మేరకు సంచలన నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ నిర్ణయంతో 94 ఏళ్ళ తర్వాత దేశవ్యాప్తంగా కులగణన జరగనుంది. ఇదొక చారిత్రాత్మక నిర్ణయమనే చెప్పాలి.1931 లో కులగణన తర్వాత 2011 దాకా కులగణన జరగలేదు. 2011లో సామజిక ఆర్థిక కులగణన చేపట్టినప్పటికీ అది పూర్తిస్థాయి కులగణన కాదని విమర్శలున్నాయి. ఈ సర్వేలో సమగ్ర కులజాబితా వెల్లడించలేదని విమర్శలున్నాయి.దేశవ్యాప్తంగా బీసీ కులగణన పట్ల రాహుల్ గాంధీ,సోనియా గాంధీ, రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో బచన్నపేట

మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, జిల్లా సందీప్, మాజీ ఎంపీటీసీ నీల రమేష్, హరి క్రిష్ణ, మ్యాకల రమేష్, అఖిల్ మాల, యూత్ కాంగ్రెస్ జనగామ మండల ఉపాధ్యక్షులు బక్క ప్రవర్ధన్,అజయ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

జనగణనతో పాటు కులగణన చేస్తామన్న కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ

తొలి సమయం డెస్క్ హైదరాబాద్ మే1:

స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా భారతదేశంలో మెజార్టీ ప్రజలైన బి.సి కుల జనగణన లేదని, తరతరాలుగా ఉత్పత్తి, శ్రమలో ఎన్నో త్యాగాలు చేసిన బి.సి సమాజాన్ని గుర్తించి బి.సి కులగణను చేస్తామని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ స్వాగతిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్డిఎల్సి, పూలే ప్రాంగణంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 95 సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కులగణన తర్వాత నేటికి బి.సి జనాభా లెక్కలు చేయలేదని, కుల జనగణన కోసం బి.సి సంఘాలు చేసిన వీరోచిత పోరాటాలు, ప్రతిపక్షాల డిమాండ్ ను గౌరవించి మోడీ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని అన్నారు. బి.సి ల సమస్యను, సామాజిక న్యాయన్ని గత నాలుగు సంవత్సరాల నుండి ఒక ప్రధాన అంశంగా, నినాదంగా తీసుకొని దేశమంతా తిరిగి ప్రజల డిమాండ్ గా ప్రస్తావించి ప్రభుత్వం మీద తీవ్ర ఒత్తిడి చేసిన కాంగ్రెస్ అక్రనేత రాహుల్ గాంధీకి ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు. ఇల్లు అలకగానే పండుగ అయినట్టు కాదని కేవలం కుల గణన చేస్తామని నామమాత్రంగా చేసి చేతులు దులుపుకోవడం ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయం జరగదని అది ఆచరణాత్మకంగా అన్ని రంగాల్లో ఇంతకాలం తీవ్ర వివక్షతకు గురైన బీసీ ప్రజలకు సమన్యాయం జరిగినప్పుడే ప్రజలందరి అభివృద్ధి జరిగి రాహుల్ గాంధీ కోరిన సమన్యాయం జరుగుతుందని భావించాలి. చట్టసభలతో పాటు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో 76 సంవత్సరాల నుండి నిర్లక్ష్యానికి గురైన ప్రజలకు న్యాయం చేయవలసిన అవసరాన్ని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం గుర్తించినందుకు సామాజిక వర్గాలు సంతోషిస్తున్నారని అన్నారు. ఈ అంశాన్ని ప్రకటనలతో కాలయాపన చేయకుండా నియమిత కాలములో కులగణన చట్ట సవరణ చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల ముందు బీసీ మేనిఫెస్టో ద్వారా రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కూడా చట్టసభలలో, నామినేటెడ్ పదవులలో, ఆర్థిక అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులు కేవలం కులగణన చేసి సమన్యాయం జరిగిందని భావించడంతో సరిపోదని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సంఘాని మల్లేశ్వర్, డాక్టర్ నల్లని శ్రీనివాసు, డాక్టర్ కొట్టే భాస్కర్, డాక్టర్ మంద వీరస్వామి లు పాల్గొన్నారు.

మే డే ఉత్సవాలు పాల్గొన్న శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

తొలి సమయం వరంగల్ మే 1

హనుమకొండ కాజిపేట బాపూజీ నగర్ పోచమ్మ గుడి కమ్యూనిటీ హల్లో కాజిపేట లోని అన్ని కార్మిక సంఘలా ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు ఘనంగా చేయడం జరిగింది అనంతరం అన్నదానం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమనికి ముఖ్య అతిధిగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు పాల్గొని మే డే జండా ను ఆవిష్కరించారు అనంతరం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 16నెలలు అయింది ఈ 16నెలలలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు చేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం తో పలుమార్లు పలు అభివృద్ధి పనుల, కాజిపేట బస్ స్టాండ్ స్థలం కోసం మంజూరి లెటర్ తీసుకరావడం జరిగింది, అలాగే మామునూర్ ఎయిర్ పోర్ట్ పనులు శర వేగంగా జరుగుతుంది అలాగే కాజిపేట్ ఫాతిమా బ్రిడ్జ్ పనులు కూడా వేగంగా జరుగుతున్నవి నేను మాటల మనిషిని కాదు చేతల మనిషిని, గత పాలకులు, నాయకులు కార్మికులను తమ స్వార్ధనికి ఉపయోగించుకున్నారు కాని నేను కార్మిక పక్షపాతిని గత సంవత్సరం మే డే రోజున కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు అన్ని కార్మిక సంఘాలకు కార్మిక భవన్ నిర్మాణం కొరకు 150గజాలు స్థలం మంజూరు పట్టాను ఈ రోజు కార్మికులకు ఇవ్వడం జరుగుతుంది ఇంకా కార్మిక సంఘాల విజ్ఞప్తి మేరకు ఇంకా 150 గజాలు మంజూరు చేస్తాను అని అన్నారు.అనంతరం కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతు కార్మిక భవన్ కు స్థలం మంజూరు చేసిన ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఈ యొక్క కార్మిక భవన్ స్థలం కొరకు కృషి చేసిన మైసారపు సీరిల్ లారెన్స్ గారికి కృతజ్ఞతలు, ధన్యవాదలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక నాయకులు కాజిపేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ ప్రెసిడెంట్ పోగుల జక్సన్, ప్రధాన కార్యదర్శి భాస్కర్, పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు గబ్బట ఎల్లేష్, ప్రధాన కార్యదర్శి కనకం శివకుమార్,, మేస్త్రి సంఘం అధ్యక్షులు ఇమ్మడి బాబు,, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మార్బల్ యూనియన్ అధ్యక్షులు రఫీ, ప్రధాన కార్యదర్శి భాష కాజీపేట టెంట్ హౌస్ యూనియన్ అధ్యక్షుడు సర్వర్ పాషా ప్రధాన కార్యదర్శి సుధాకర్,చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు షేక్ అస్గర్, కాజిపేట్ ట్రైసిటీ ఆటో యూనియన్ అధ్యక్షుడు గడిపే శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి నర్మెట మధుకర్ కోశాధికారి జేరిపోతుల వెంకన్న. కాంగ్రెస్ నాయకులు 62,63,డివిజన్ ల కార్పొరేటర్స్ జక్కుల

రవీందర్, విజయశ్రీ రజాలి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు ఎండీ అంకుష్, సిలువేరు విజయభాస్కర్, ఇప్ప శ్రీకాంత్, దొంగల కుమారస్వామి బబ్లు దార్ల రాజకుమార్ ఎండి సాదిక్ భూషపాక శ్రీనివాస్,పోగుల శ్రీనివాస్, కొమురవెల్లి రమేష్ తిరుపతి శ్రీనివాస్ శోభన బోయిన బిక్షపతి సుంక సతీష్ మాతంగి స్వామి, మునగాల తిరుపతి ఈ యాసీన్,తదితరులు పాల్గొన్నారు

పైవేటు స్కూళ్లకు సర్కార్ వార్నింగ్

ర్యాంకులు ప్రకటిస్తే గుర్తింపు రద్దు

తొలి సమయం వరంగల్ మే 1

తెలంగాణ ప్రభుత్వం (తెలంగాణ) పదవతరగతి ఫలితాలను విడుదల చేసిన సంగతి తెలిసిందే. రిజల్ట్ వచ్చిందంటే చాలు ప్రైవేటు పాఠశాలలు(ప్రైవేట్ స్కూల్స్) ర్యాంకుల మోత మోగించినట్టు ప్రచారం మొదలు పెడతాయి. ఒకటి..ఒకటి..ఒకటి, రెండు, రెండు రెండు అంటూ టీవీల్లో పేపర్లలో యాడ్స్ ఇస్తుంటాయి. అయితే అలాంటివి చేస్తే చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. ర్యాంకులు ప్రకటిస్తే స్కూల్ గుర్తింపు రద్దు చేస్తామని వార్నింగ్ ఇచ్చింది.జీవో ఎం.ఎస్ నంబర్.145 ప్రకారం 1997-98 నుండి ర్యాంకులను ప్రకటించడం లేదని తెలిపింది. ఏ మేనేజ్మెంట్ లేదా సంస్థ అయినా ఈ ఉత్తర్వులు ఉల్లంఘించి ర్యాంకులు ప్రకటిస్తే చట్ట ప్రకారం వాటి గుర్తింపు రద్దు చేసే అవకాశం ఉంటుందని స్పష్టం చేసింది. ఇదిలా ఉంటే ర్యాంకులు ప్రకటించడం వల్ల తక్కు మార్కులు వచ్చిన విద్యార్థుల తల్లి దండ్రులు వారిని మందలించే అవకాశం ఉంది. వ్యాపారం కోసం స్కూళ్లు చేసే ప్రకటనల వల్ల విద్యార్థులు మానసిక ఆందోళన చెందే అవకాశం కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

మృతుల కుటుంబాలను పరామర్శించును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొలి సమయం తొర్రూరు మే 01

తొర్రూరు మండలం నాంచారి మడూర్ గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చనిపోయిన వారి కుటుంబాలను పరామర్శించినాడు సోమ ధనలక్ష్మిఅలాగే గిద్ద కంచు కృష్ణమూర్తి వారి కుటుంబాలను పరామర్శించినాడు కాలు విరిగి ఉన్న వ్యక్తిని కూడా కర్ర వెంకన్నను కూడా సారు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాంచారి మడూర్ గ్రామ ఇన్చార్జి అనుముల ప్రదీప్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్ గ్రామ మాజీ సర్పంచ్ యధాలక్ష్మి మాజీ ఎంపిటిసి కుంభంసుకన్య గారు గుంటుక కుమారస్వామి గుంటుక యాకయ్య యూత్ నాయకులు దీకొండ శ్రీనివాస్ నలమాస సంపత్ మేకల మధు పాల్గొన్నారు

భవన రంగాల కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా మేడే వారోత్సవాలు

బచ్చన్నపేట మే 1 తొలి సమయం న్యూస్

బచ్చన్నపేట మండల కేంద్రంలో తెలంగాణ భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం ఆధ్వర్యంలో 139 వ మేడే వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా బచ్చన్నపేట టిబిఎన్ఆర్ కేఎస్ మండల అధ్యక్షుడు జెర్రిపోతుల రాజు జెండా ఆవిష్కరించి మాట్లాడారు 1886లో చికాగో నగరనా వేలాది మంది కార్మికులు 18 గంటల పని దినాని ఎనిమిది గంటలకు కుదించాలని నిరసిస్తూ ఎంతోమంది కార్మికులు తమ రక్తాన్ని ధారబోసి సాధించుకుందే మేడే అని అన్నారు ఈ మేడే సందర్భంగా అమరులను స్మరించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని కర్షకులకు శ్రామికులకు ప్రపంచ కార్మికులకు మేడే దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, మరియు బచ్చన్నపేట పట్టణ అధ్యక్షులు గంధమల్ల కిష్టయ్య ఆధ్వర్యంలో బి ఎన్ ఆర్ కె ఎస్ జెండా ఆవిష్కరించి శ్రమను నమ్ముకొని చెమటోడుస్తున్న ప్రతి కార్మికుడికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, టైల్స్ అధ్యక్షుడు గంధ మల్ల కిష్టయ్య కాసర్ల కరుణాకర్, బియ్య ఐలయ్య , పర్వతాలు, పెయింటింగ్ యూనియన్ అధ్యక్షులు జె ర్రిపోతుల అంజయ్య, ఉప్పరి నరసయ్య, రంగారెడ్డి, ఇరుగు మహేందర్, గంధమల్ల నరేష్, గుడ్ల మనోహర్, అబ్బ సాయిలు, పుల్లయ్య, బిక్షపతి, జంపయ్య, కుక్కుడాల పాండు రంగం, శ్రీనివాస్, జయరాజ్, లక్ష్మయ్య, సంపత్, కిషన్, ఉప్పలయ్య, ఉపేందర్,సిద్దులు,మోహన్, అల్వాల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

బచ్చన్నపేట మే 1 తొలి సమయం న్యూస్

బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశ్వపూర్ హమ్లెట్ గ్రామమైన జయాల గ్రామంలో గిద్దల పుష్ప నరసయ్యల కుమార్తె రాణి వివాహ మహోత్సవానికి వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఆముదాల భూపాల్ రెడ్డి చేతుల మీదుగా వివాహ వేదిక వద్ద పుస్తె మట్టెలను వారి తల్లిదండ్రులకు అందజేశారు. గ్రామ తాజా మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ మాట్లాడుతూ ఆడబిడ్డ పెళ్ళికి సహాయం అందించమని అడగగానే మరో మారు ఆలోచించకుండా వెంటనే సంబంధించి పుస్తే మట్టెలు అందించిన వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్ కుమార్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా పెళ్ళికూతురు కుటుంబ సభ్యులు ఎంతో ఆనందాన్ని వ్యక్తపరుస్తూ వాస్విక్ ఫౌండేషన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో మరికూకు బాలయ్య, గిద్దెల కర్ణాకర్, రాకేష్, ప్రశాంత్, భాస్కర్, క్రాంతి, అరవింద్, కుమార్ రాజు, హరిబాబు భగన్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కోడూరుశివకుమార్ గౌడ్

బచ్చన్నపేట మే 1 తొలి సమయం న్యూస్



బచ్చన్నపేట మండలం, కొన్నే గ్రామానికి చెందిన ఉప్పలలత లింగారెడ్డి కూతురు వినీషా(అలేఖ్య) పూర్ణచందర్ గార్ల వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి పెళ్ళికానుకగా 5000ఐదువేల రూపాయలు కానుకగా కోడూరు శివకుమార్ గౌడ్ అందించారు. ఈ సందర్భంగా వంచ వెంకటరెడ్డి, నరసింహారెడ్డి, కందుకూరి కనకరాజు, ఉమ్మెత్తల సంతోష్ రెడ్డి, పిట్టల వెంకటేష్ ,కర్రె సంపత్ ,తదితరులు పాల్గొన్నారు.

శబాష్ అవిశ్వాశ్రీ

-10వ తరగతిలో ఉత్తమ ప్రతిభకు ప్రశంసలు

అధ్యక్షుడు మంగళ పెల్లి హుస్సేన్

తొలి సమయం మహబూబాబాద్ మే1:

ఇటీవలే పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన వేల్పురి నాగసాయి అవిశ్వా శ్రీ ని అభినందించి సన్మానం చేసారు నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు మంగళ పెల్లి హుస్సేన్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేషనల్ హ్యూమన్ రైట్స్ లీగల్ అడ్వైసర్ వేల్పురి వంశీకృష్ణ శిల్ప దంపతులు జన్మించిన ద్వితీయ పుత్రిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పదో తరగతి పట్టుదల చదివి ప్రతిభను కనబర్చింది అన్నారు కృషి,నిరంతరం శ్రమ, కష్టపడి ఇష్టపడి విశ్వాసం నమ్మకంతో చదివితే ఉన ఫలితాలు సాధించవచ్చు అనడానికి నిదర్శనం అవిశ్వాస శ్రీ నిలిచారు అన్నారు. ఈ సందర్భంగా నాగసాయి అవిశ్వాస శ్రీ మాట్లాడుతూ, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు బంధుమిత్రులు సపోర్టుతో నేను మంచి మార్కులు సాధించినందుకు గర్వపడుతున్నానని ఎంతో ఉత్సాహంగా ఉన్నదని అభిప్రాయాలు వ్యక్తం చేసింది..

టీ ఎన్జి ఓ స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ ఆధ్వర్యంలో జిల్లా అధికారి ఏ. రవీందర్కి రెడ్డికి ఘన సన్మానం

తొలి సమయం, మహబూబాబాద్ మే1:

పదవ తరగతి ఫలితాలలో, మహబూబాబాద్ జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ప్రథమ స్థానం సాధించిన నేపథ్యంలో, జిల్లా విద్యాశాఖ అధికారి డా. ఏ.రవీందర్ రెడ్డిని, కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ వి . రాజేశ్వర్ ని మరియు ఏసీజీఇ ఎం. శ్రీరాములుని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో టీ ఎన్ జివో స్కూల్ ఎడ్యుకేషన్ ఫోరమ్ జిల్లా అధ్యక్షుడు ఏం.గణేష్, జనరల్ సెక్రటరీ ఎండీ. ముజాహిద్,ఆఫీస్ సూపరింటెండెంట్ లు ఏ ఉమామహేశ్వర్ మరియు కె.జ్యోతి, సి హెచ్.శ్రీనివాస్, ఎస్బి. శ్రీనివాస్, ఎండీ. సమద్ అహ్మద్ ఎం. శ్రీకాంత్, ఎం. రమేష్ మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

తొలి సమయం వరంగల్ మే 1

వేసవి ఉచిత క్రీడా శిబిరాలను చిన్నారులు, క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలనిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జిల్లా యువజన, క్రీడాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి శిబిరాలను గురువారం జిల్లా కేంద్రంలోని ఓ సిటీ స్టేడియంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు తమకు నచ్చిన క్రీడా అంశాన్ని ఎంపిక చేసుకొని అందులో రాణించాలన్నారు. మే 1 నుండి జూన్ 6 వరకు జరిగే వివిధ క్రీడా అంశాల్లో కోచ్‌లు, సీనియర్ క్రీడాకారులు పర్యవేక్ష ణలో మెలకువలు నేర్చుకొని ఆటలో రాణించాలన్నారు. అనంతరం శిబిరాలను ప్రారంభిం చారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 10 గ్రామీణ ప్రాంతాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు నేటి నుంచి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడా శిక్షణలతో పాటుగా అర్బన్ (పట్టణ) ప్రాంతాలకు సంబంధించిన పిల్లలను కూడా క్రీడారంగంలో ప్రవేశం కల్పించి అటు శారీరకంగా ఇటు మానసికంగా దృఢంగా ఉండేలా తయారు కావాలనే ఉద్దేశంతో స్థానిక ఓ సిటీ స్టేడియంలో ఒలంపిక్‌లో గుర్తింపు ఉన్న ఖోఖో, క్రికెట్ మరియు జూడో క్రీడా అంశాల్లో కోచ్‌లు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారని తెలిపారు.తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలలో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని, క్రీడల ద్వారా కలిగే ప్రయోజనాలు , ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని కలెక్టర్ అన్నారు. వేసవి సెలవులలో ఉన్న సమయాన్ని సక్రమమైన ప్రణాళికతో క్రీడలలో చేరాలన్నారు.ఈ సందర్భంగా అర్బన్ వేసవి క్రీడా శిక్షణ శిబిరాల శిక్షకులకు క్రీడా సామగ్రిని జిల్లా కలెక్టర్ గారి చేతుల అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా యువజన క్రీడల అధికారి సత్య వాణి, తహసీల్దార్ ఇక్బాల్, ఒలంపిక్ అసోసియేషన్ సెక్రటరీ కైలాష్ యాదవ్,ఓయాసిస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ పరంజ్యోతి , జెఎన్టియు స్పోర్ట్స్ బోర్డ్ కన్వీనర్ దిలీప్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ సెక్రటరీ సంజీవ్ , క్రీడాకారులు తల్లిదండ్రులు వాకర్స్ పాల్గొన్నారు.

కార్మికుల ఐక్యతకు నిదర్శనం మే డే రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

వరంగల్ లక్ష్మీపురం మార్కెట్లో మేడే వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

తొలి సమయం వరంగల్ మే 1

దేశానికి వెన్నెముక శ్రామిక శక్తియని, వారి అవిశ్రాంత, అంకిత భావానికి ఐక్యత, పోరాటాలకు గుర్తింపుగా కార్మిక దినోత్సవం నిలుస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు.అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని (మే 1) పురస్కరించుకొని వరంగల్ నగర పరిధి లక్ష్మీపురం మార్కెట్ లో ఘనంగా నిర్వహించిన మేడే వేడుకల్లో మంత్రి శ్రీమతి కొండా సురేఖ పాల్గొని కార్మిక జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రపంచ కార్మిక, కర్షక, శ్రామికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, కార్పొరేటర్లు చింతాకుల అనిల్ కుమార్, ప్రవీణ్ కుమార్, కార్మిక సంఘాల నాయకులు,మహిళా, హమాలీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీమతి కొండా సురేఖ మాట్లాడుతూ మే డే స్ఫూర్తితో తెలంగాణ ప్రజాప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.సమాజ శ్రేయస్సు కోసం, తమ కుటుంబం కోసం కార్మికులు సాధించిన విజయాలు సహకారం మరిచిపోలేనిదని అన్నారు. కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుందని తెలిపారు.మే డే ఒక చారిత్రాత్మక చైతన్య దినమని,చికాగోలో ఉన్న కొంత మంది ప్రాణత్యాగం చేసి ప్రపంచంలోని కార్మిక వర్గాలకు కొత్త వెలుగును ప్రసాదించిన రోజని,ప్రజల శ్రమను రోజుల తరబడి దోచుకున్న సమయం లో ఈ చాకిరీ మేం చేయలేమని పనిముట్లు కింద పడేసి ఎనిమిది గంటల పని దినం కోసం పోరాడి చివరకు ప్రాణాలను సైతం తృణ ప్రాయంగా త్యజించడం కార్మిక వర్గ పోరాట పటిమకు నిదర్శనమన్నారు. 24 గంటలలో ఎనిమిది గంటలు పని, ఎనిమిది గంటలు విశ్రాంతి, ఎనిమిది గంటలు రిక్రియేషన్ అన్న పద్ధతిని కార్మికులు పోరాటం ద్వారా సాధించుకున్నారని మంత్రి

తెలిపారు.అంతకుముందు మంత్రి. కలెక్టర్ తో కలసి మార్కెట్ కలియతిరిగి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ కూరగాయల వ్యాపారులను ఆడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా కార్మిక విశ్రాంతి భవనం ఏర్పాటు చేయాలని కార్మికులు మంత్రిని వినతి పత్రాన్ని అందించగా మంత్రి సానుకూలంగా స్పందించారు.

కార్మిక లోక చైతన్యానికి కృషి చేస్తాను

తొలి సమయం వరంగల్ మే 1

మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్కాజీపేట రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నిర్వహించిన మే డే ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొదట జెండాను ఎగరవేశారు.ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మిక లోకానికి శు భాకాంక్షలు కార్మికుల కోసం మే మాసం అంతా ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించనున్నాం.కాంగ్రెస్ 16 నెలల పాలనలో ఆటో కార్మికుల జీవితాలు ఆగం అయ్యాయని అన్నారు దాదాపు 50కి పైగా ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారుకాంగ్రెస్ ఎన్నికల వాగ్దానం మేరకు ప్రతి సంవత్సరం ఒక్కో ఆటో కార్మికునికి 12 వేల రూపాయల భృతిని అందించాలని డిమాండ్ చేశారు ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోని పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు ఉపాధి కార్మికుల నుంచి మొదలుకొని మున్సిపల్ కార్మికులకు వెంటనే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు కార్మికుల పిల్లలు ఉన్నత చదువులు చదువుకోవాలని పరితపిస్తున్నామని అన్నారుకార్మికుల పిల్లలకు ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు రానున్న రోజుల్లో కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలపై పోరాడుతాం .కార్యక్రమంలో ఆర్పీఎఫ్ సీఐ ఛటర్జీ, ప్రతాపరుద్ర ఆటో యూనియన్ అధ్యక్షులు మొట్ల నర్సింగ్, ప్రధాన కార్యదర్శి సంతోష్, కోశాధికారి శంకర్ నాయక్, గడ్డం నరహరి, పాలడుగుల రవి, శివ, బొక్క స్వామి, బచ్చు అనిల్ కుమార్, జేకే, రమేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్టు కాలువకు భూ సేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయండి

గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే కోసం భూములిచ్చిన రైతులకు పరిహారాన్ని వెంటనే చెల్లించాలి - హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

తొలి సమయం వరంగల్ మే 1

హనుమకొండ కలెక్టరేట్ లో రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులతో పనుల పురోగతిపై సమీక్ష హనుమకొండ గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం హనుమకొండ జిల్లా పరిధిలోని వేలేరు, భీమదేవరపల్లి మండలాల్లో భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య రెవెన్యూ అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం చేపడుతున్న భూ సేకరణ ప్రక్రియ, పరకాల నియోజకవర్గంలోని గ్రీన్ ఫీల్డ్ హైవే కోసం భూములు ఇచ్చిన రైతులకు పరిహారం చెల్లింపు, జాతీయ రహదారుల నిర్మాణ పనులలో పూర్తి చేయాల్సిన వాటిపై హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, నేషనల్ హైవేస్ ప్రాజెక్టు డైరెక్టర్ దుర్గాప్రసాద్, మేనేజర్ సంపత్ రావు, ఇతర అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఆయా పనులకు సంబంధించిన పురోగతిని అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భీమదేవరపల్లి, వేలేరు మండలాల పరిధిలో గౌరవెల్లి ప్రాజెక్టు కాలువ కోసం చేపట్టిన భూ సేకరణ ప్రక్రియను మే చివరి నాటికల్లా ప్రాథమిక డిక్లరేషన్ పూర్తి చేయాలని ఆర్డీవో రాథోడ్ రమేష్ ను ఆదేశించారు. అదేవిధంగా గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే లో భాగంగా భూములు కోల్పోతున్న పరకాల దామెర శాయంపేట ఆత్మకూర్ మండలాల పరిధిలోని గ్రామాల నిర్వాసితులకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆర్డీవో నారాయణ ను కలెక్టర్ ఆదేశించారు. జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా ఫీల్డ్ పనులను త్వరగా పూర్తిచేయాలని జాతీయ రహదారుల శాఖ అధికారులకు తెలియజేశారు. ఈ సమావేశంలో

తహసీల్దార్లు విజయలక్ష్మి, జ్యోతి వరలక్ష్మి దేవి, జగన్మోహన్ రెడ్డి, సత్యనారాయణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

గ్రామాలకు పరిశుభ్రమైన తాగునీరు ను సరఫరా చేయాలి

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతంగా సాగేలా చర్యలు చెపట్టాలి - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

తొలి సమయం వరంగల్ మే 1

హనుమకొండ: జిల్లాలోని ప్రతి గ్రామం, ఆవాసాలకు పరిశు భ్రమైన తాగునీరును సరఫరా చేయాలని, అందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలో తాగునీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన అంశాలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రామాలలో తాగునీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. అవసరమైన చోట్ల అద్దె ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలన్నారు. జీడబ్ల్యూఎంసి పరిధిలో కూడా తాగునీటి సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు. గ్రామాలు, ఆవాసాలలో తాగునీరు సరిగా సప్లై అవుతుందా లేదా అనేది చూడాలన్నారు. నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ సరిగ్గా జరిగే విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్రమైన తాగునీటిని సరఫరా చేసేందుకు పంచాయతీ కార్యదర్శులు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల అంశంపై కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు వేగవంతమైన చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు వేగంగా చేయాలన్నారు. ఆయా గ్రామాల లబ్ధిదారుల జాబితాను ఆన్లైన్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో బేస్మెంట్ దశకు వచ్చిన లబ్ధిదారులకు బిల్లు చెల్లింపు కోసం ఆన్లైన్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల సంఖ్యను శు క్రవారం రోజున గ్రామాల వారీగా అధికారులు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ జాబితాను సమర్పించాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాలలో లబ్ధిదారుల వివరాలను అందజేస్తే అందుకు సంబంధించి ప్రొసీడింగ్స్ ను ఇవ్వనున్నట్లు తెలిపారు. చేయూత పింఛన్లు, రాజీవ్ యువ వికాసం పై కలెక్టర్ మాట్లాడారు. రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక జాబితా ఈ నెల 10వ తేదీ నాటికి పూర్తి కావాలాన్నారు. జాబితా లోని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ను చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రవీందర్, డిపిఓ లక్ష్మీ రమాకాంత్, మిషన్ భగీరథ ఎస్ఈ మల్లేశం, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాలరాజు, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి మురళీధర్ రెడ్డి, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీలత, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి ప్రేమకళ, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, ఎంపీడీవోలు,ఎంపీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పోషకాహార లోపం, అతి పోషకా హారం లోపం ఉన్న పిల్లల పై జాగ్రత్త తీసుకోవాలి

యాక్షన్ ప్లాన్ తో పాటు అంగన్వాడి సెంటర్ ను శుభ్రంగా ఉంచుకోవాలి

కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

తొలి సమయం మహబూబాబాద్,మే.1

గురువారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా సంక్షేమ శాఖ లోని అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖలో ప్రాజెక్ట్ వారీగా తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లల గురించి తీసుకోవలసిన జాగ్రత్తలు,వాటి నివారణ చర్యల గురించి సంబంధిత అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రతి నెల అంగన్వాడీ సెంటర్ లో తీవ్ర లోప పోషణ, అతి తీవ్ర లోప పోషణ ఉన్న పిల్లలను గుర్తించి మెడికల్ అసెస్మెంట్ జరిగేలా చూడాలని, ఫాలో అప్ చేయాలని మరియు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలని, అంగన్వాడీ సెంటర్ నిర్వహణ పరిశుభ్రంగా ఉండాలన్నారు. (ఈసీసి ఇ) బాల్య సంరక్షణ మరియు

విద్య, ఆక్టివిటీస్, ట్రాకింగ్ ఆఫ్ లెర్నింగ్ లెవెల్స్ 3 -6 సం లోపు పిల్లలో అభిజ్ఞాత్మక అభివృద్ధి జరిగేలా చూసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ధనమ్మ, మహబూబాబాద్, గూడూరు, తొర్రూరు,మరిపెడ, డోర్నకల్ సిడిపిఓలు శిరీష, నిలోఫర్ డిసౌజా, కమలా దేవీ, ఎల్లమ్మ, లక్ష్మి పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్ గోపికృష్ణ, సఖీ వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ శ్రావణి, వుమెన్ ఎంపవర్మెంట్ అధికారి మహేశ్వరీ, హబ్ కో ఆర్డినేటర్ మరియు చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ వీరన్న,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్,రవాణా మరియు బిసీ సంక్షేమ శాఖ

తొలి సమయం వరంగల్ మే 1

వడ్ల ధాన్యం కొనుగోలు లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు రైతుల అకౌంట్ లో ధాన్యం డబ్బులు పడేలా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేయాలి. ధాన్యం కొనుగోలు లు ఎలాంటి అదనపు తాలు ,తూకం పేరుతో రైతులను ఇబ్బందులు పెట్టవద్దు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏదైనా ఇబ్బందులు సమస్యకు సలహాలు సూచనల కోసం రైతులు టోల్ ఫ్రీ నెంబర్ 1800 4250 0333 కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని తెలిపారు. వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులకు తాగునీరు, రాత్రి వేళ ఇబ్బందులు లేకుండా విద్యుత్ దీపాలు ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.

10వ తరగతి ఫలితాల్లో 99. 36% ఉత్తీర్ణత సాధించిన ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు

పరీక్షకు హాజరు అయిన విద్యార్థుని విద్యార్థుల సంఖ్య 939

ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థుల సంఖ్య 933

తొలి సమయం మహబూబాబాద్,మే1:

గౌరవ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఐ.టి.డి.ఎ. పి.ఓ చిత్రా మిశ్రా గార్ల పర్యవేక్షణ, సలహా సూచనల మేరకు 2024-25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ స్కూళ్ళలో, హాస్టల్లలో, బెస్ట్ అవేలబుల్ స్కూళ్లలో చదువుతున్న 939 విద్యార్థిని విద్యార్థులు పరీక్షలకు హాజరు అయ్యారు 933 విద్యార్థులు ఉత్తీర్ణత పొంది 99.36 ఉత్తీర్ణత శాతం సాదించారు రాష్ట్రములోనే మహబూబాబాద్ జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ప్రథమ స్థానంలో నిలిచిందని ట్రైబల్ వెల్ఫేర్ ఉపసంచాలకులు దేశీరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులోబాలుర ట్రైబల్ వెల్ఫేర్ హై స్కూల్ నుండి గాపెల్లి భరత్ 600 మార్కులకు గాను 571 మార్కులు రాగా, బాలికల ఆశ్రమ హైస్కూల్, మహబూబాబాద్ నుండి తేజావత్ అక్షితకు 563, ముత్యాలమ్మ గూడెం గుగులోతు అఖిలకు 561 మార్కులు వచ్చాయని తెలిపారు.ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రశంసలు తెలుపుతూ ఘనంగా సన్మానం చేశారు

వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్షా

తొలి సమయం వరంగల్ మే 1

హనుమకొండబీ వరంగల్ పశ్చిమ నియోజక వర్గంలోని వివిధ అభివృద్ధి పనులపై జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి ల సమక్షంలో రెవెన్యూ, కుడా, ఆర్ అండ్ బీ, స్కిల్ డెవలప్మెంట్, ఇతర శాఖల అధికారులతో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజక వర్గం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ ఏర్పాటు, కాజీపేట బస్టాండ్, కాజీపేట దర్గా ఆర్వోబీ, తదితర అభివృద్ధి అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న ప్రభుత్వ సంస్థల భవనాలకు అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలని, ఆ భూముల సర్వే రిపోర్ట్ ను అధికారులు అందజేయాలన్నారు. అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, కాజీపేట తహసీల్దార్ బావు సింగ్, కుడా పీవో అజిత్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మే 04 నీట్ జాతీయ అర్హత పరీక్ష కు సర్వం సిద్ధం

పరీక్షకు ఏర్పాటు పరిశీలన పూర్తి - జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

తొలి సమయం మహబూబాబాద్, మే.1

మే 4న జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్-2025 కు జిల్లా కేంద్రంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలను గురువారం రెవెన్యూ అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మ చారీ తో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మే 4వ తేదీన మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నీట్-2025 పరీక్ష జరగనున్నట్లు పేర్కొన్నారు.జిల్లా నుంచి (513) మంది విద్యార్థులు ఈ నీట్ పరీక్షకు హాజరుకానున్నట్లు వెల్లడించారు. (3) అబ్జర్వర్లతో పాటు (46) మంది ఇన్విజిలేటర్స్ అందుబాటులో ఉంటారన్నారు .విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష రాసేందుకు వీలుగా తరగతి గదుల్లో బెంచీలు, కుర్చీలు లైటింగ్, ఫ్యాన్లను సమకూర్చాలన్నారు. అలాగే తాగునీరు, మూత్రశాలలు, తదితరాల వంటి మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు.సీసీ కెమెరాల పనితీరును సరిచూసుకోవాలని, ఏవైనా పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాల పనితీరు బాగోలేకుంటే కొత్తవి బిగించాలన్నారు.నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా తరగతి గదులను శు భ్రంగా ఉంచాలని, పరిసరాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు.అదే విధంగా పరీక్ష రాసే సమయానికి కేంద్రాల వద్ద 144 సెక్షన్ ను అమలు చేయాలన్నారు. జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలన్నారు. భద్రత దృష్ట్యా పరీక్ష కేంద్రాల వద్ద గస్తీ పటిష్టంగా నిర్వహించాలన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా బస్సుల సౌకర్యం కల్పించాలని, ఆరోగ్య శాఖ సిబ్బంది, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉండాలని తెలిపారు.ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేశాకే పరీక్ష కేంద్రంలోకి అనుమతించాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట అదనపు ఎస్పీ తిరుపతి రావు, మహబూబాబాద్ ఆర్డీఓ కృష్ణవేణి, విద్యా శాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి, కాలేజి ప్రిన్సిపాల్ జాక్విరన్, మహబూబాబాద్ తహసీల్దార్ భగవాన్ రెడ్డి, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ ముకేశ్, మెడికల్, ఫైర్, ఎన్.పి.డి.సి.ఎల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

మహిళలకు భద్రత సౌకర్యాలు కల్పించాలి జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి

తొలిసమయం, ఇల్లందు.మే, 01.

స్థానిక ఇల్లందు కోర్టు ఆవరణంలో మే డే సందర్భంగా ఇల్లందు మండల న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ వారు మాట్లాడుతూ మే డే అంటేనే ఒక చరిత్రత్మక దినోత్సవం అని, పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు, సమాన పని వేళలు సమాన వేతనం ఉంటాయని, ముఖ్యంగా మహిళలు పనిచేసే చోట వారిపై లైంగిక చర్యలకు పాలు పడితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని మహిళలకు పని ప్రదేశాలలో యాజమాన్యాలు భద్రతపరంగా బూట్లు, టోపీలు, హ్యాండ్ గ్లౌజులు మెడికల్ కిట్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి గారితో పాటు ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాంపల్లి ఉమామహేశ్వరరావు, తపాలా సిబ్బంది ,కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మేడే స్ఫూర్తితో దేశ ఐక్యతకు పోరాడుదాం

ఆదర్శ నాయకుడు సుందరయ్య - సిపిఎం

తొలిసమయం, ఇల్లందు.మే, 01.
దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకవస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపైన,ప్రజల్లో మతోన్మాదం తో తీసుకవస్తున్న ప్రజల చీలికపై ప్రజలను మేడే స్ఫూర్తి నింపి ఐక్యంగా నిలబెట్టాలని కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ లు అన్నారు సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యలయం వద్ద మేడే జెండా ఆవిష్కరణ అదేవిధంగా పుచ్చలపల్లి సుందరయ్య జయంతి ని నిర్వహించడం జరిగింది.వినోభా నగర్, సుందరయ్య నగర్, సుభాష్ నగర్, 21పిట్, స్టేషన్ బస్తీ, 13,14 బస్తిలు,దేవులపల్లి యాకయ్య నగర్, సున్నం రాజయ్య నగర్లలో జెండా ఆవిష్కరణ లు జరిగాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నష్టం చేసే అన్ని రకాల విధానాలు ఆపాలని కార్మికుల పక్షాన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన వేతనాల కోసం చట్టాలు చేయాలని అన్నారు.నరేంద్ర మోడీ మూడవసారి అధికారులకు వచ్చాక పెట్టుబడిదారులకు సేవ చేస్తూ కార్మిక వర్గానికి నష్టం చేసే విధానాలన్నీ తీసుకొస్తున్నాడని వీటిపై పోరాడుతామని దేశంలో రాష్ట్రంలో ధరలు నియంత్రంచలేని పాలకులు అధికారంలో ఉన్నారని అందువల్లే నేడు కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని కేరళలో ధరల అదుపు చేసే విధంగా 18 రకాల నిత్యవసర వస్తువులు పౌరసరఫరాల శాఖ ద్వారా అందిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం గొప్పలకు పోయి అదానికోసం అంబానీ కోసం పనిచేస్తుందో తప్ప కార్మిక వర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, సుల్తానా, సంధ్య, రాము, సర్వన్, లక్ష్మి, మాదారపు వెంకటేశ్వర్లు, కొడెం బోస్, అబ్బాస్, మరియ, విజయ్, రాజమౌళి, కడారి వెంకటమ్మ, సోమ కృష్ణ, శీలం వెంకయ్య, మమత, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

బికార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు

తొలిసమయం, ఇల్లందు.మే, 01.
ఈరోజు ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే 1 పురస్కరించుకొని ఈరోజు ఇల్లందు పట్టణంలోని టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో మరియు భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ కమిటీ వారి ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా టీబీజీకేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్ మరియు ఉద్యమ నాయకులు సిలివేరి సత్యనారాయణ మాట్లాడుతూ ముందుగా కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. మేడే స్ఫూర్తితో రాష్ట్రంలోని శ్రామికుల హక్కులను కాపాడుతూ ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల పట్ల చూపించిన చిత్తశుద్ధిని గుర్తు చేసుకున్నారు. కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం ఆలోచించి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వం పని చేసిందని అన్నారు. ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కార్మికులు సంతోషంగా ఉన్నారని వారికి వైద్య జీవిత బీమా వంటి పథకాలతో పాటు కార్పోరేట్ దవాఖానాలో చికిత్సలు అందించారని గుర్తు చేశారు. వారసత్వ ఉద్యోగాలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి అంటే దానికి కారణం భారత రాష్ట్ర సమితి అధినేత ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ గారిని అన్నారు. అంతేకాకుండా కార్మికుల కోసం గృహ లోన్లతో పాటు, దేశానికి వెలుగులు అందిస్తున్న కార్మికుల శ్రమని గుర్తించి వారి కోసం ఎన్నో సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు. పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలబెట్టామని రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానాలను అమలు చేసి ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించిన ఘనత తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ గారిది అని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారిదని అన్నారు. బంగారు తెలంగాణ లక్ష్యంగా పనిచేస్తూ కార్మికుల సంక్షేమం కోసం పాటుపడిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని భవిష్యత్తులో రాష్ట్రంలో రానున్నది గులాబీ ప్రభుత్వమేనని రాష్ట్రంలోని

కార్మికుల సమస్య పట్ల కొట్లాడి పోరాడేది కేవలం గులాబీ జెండా అని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు పట్టణ నాయకులు మహమ్మద్ అబ్దుల్ జుబ్బారు, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, లలిత్ కుమార్ పాసి, ఎస్.కె చాంద్ పాషా, సుందరగిరి శ్రీను,మద్ది.మల్లేష్ యాదవ్,బజారు సత్యనారాయణ, మూల గుండ్లు ఉపేందర్, వార రమేష్, రఘువీరా రెడ్డి, బోల్ల గోపి, ఎస్కే ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు

పేదల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా

ఎర్ర జెండా బలపడితేనే శ్రామికవర్గానికి మనుగడ - కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా 'మేడే' నిలవాలి

మేడే ఉత్సవాలను గనులపై కార్మిక వాడల్లో ఘనంగా నిర్వహించారు

తొలిసమయం, ఇల్లందు.మే, 01.
ఇల్లందు: పేదల పక్షాన నిలబడి వారి హక్కు సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని లిసిఐఐ రాష్ట్ర సమితి సబ్యులు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సబ్యులు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బందం నాగయ్య పునరుద్ఘాటించారు. 139వ మేడే ఉత్సవాలను సిపిఐ, ఏఐటీయూసీ కార్యాలయంలో, గనులపై జెకెఓసి, సివిల్ డిపార్ట్మెంట్ ,ఎస్ %డ%పీసీ,సింగరేణి హస్పిటల్ ,24 ఏరియా ,కొమరయ్యవిగ్రహం,మార్కెట్ యార్డ్ ,జిసిసి గోడౌన్ ,వార్షికోత్సవాల స్థూపం ,21 పిట్, విఠల్ రావు విగ్రహం, అప్జల్ స్థూపం వద్ద,పోలంప్లి రాజీవ్ నగర్ మరియు బస్తిలలొ,తదితర ప్రాంతాల్లో ఎర్ర జెండా లను నాయకులు ఆవిష్కరించారు వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. 1986లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్ఫూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తోందని, మేడే స్ఫూర్తిగా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కూడా హరించి యాజమాన్యాలకు కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలకు పాల్పడుతోందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ గోసపెడుతోందని, పోరాడి సాధించుకున్న 44 చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు కోడులుగా మార్పు చేసిందని అన్నారు. మోసపూరిత కుట్రలు, కుతంత్రాలతో మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎల్ఐసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కారు చౌకగా బంగారు పళ్ళెంలో పెట్టి అందిస్తున్నారని విమర్శించారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని విమర్శించారు. దేశ సంపద, కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా దేశ వ్యాప్తంగా మేడేను జరుపుకుంటున్నాము అని వారు అన్నారు. లిఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, , సిపిఐ మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య,గుగులొత్ కృష్ణ ,టి వెంకటేశ్వరరావు ,ఫిట్ కార్యదర్శులు ,భుషణం, నూనె శ్రీనివాస్,చాంద్ పాష, ఎస్ రవి, హుస్సేన్, అనీత, నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, చిక్కా శ్రీనివాస్,23 వ వార్డు కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, హమాలి వర్కర్స్ యునియన్ నాయకులు చౌడపొయిన రామ్మూర్తి,బైరవెని సదానందం, మదు, బొల్లి కోమరయ్య,వడ్ల శ్రీనివాస్, జంగంపల్లి మోజెస్ ,మంచాల వెంకటేశ్వర్లు, బొప్పశెట్టి సత్యనారాయణ,బొడ రవి , షెక్ వళి,రవిశంకర్, మురహరి, సురేష్, దీన్ దయాల్, యాకుబ్ పాష, తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ శుభకార్యాలలో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

తొలిసమయం, ఇల్లందు.మే, 01.
ఈ సంవత్సరం వైశాఖమాసంలో మొదటి గురువారం పంచమి రోజున వివాహ ముహూర్తాలు బాగా ఉండడంతో రాజకీయ నాయకులకు పాల్గొనడం తప్పడం లేదు. రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామానికి చెందిన ధనియాకుల రామ నరసయ్య- కస్తూరి ల కుమారుడైన సాయిరాం యాదవ్ భవానిల వివాహం,. కామేపల్లి మండలం రుక్కి తండ గ్రామానికి చెందిన లకావత్ శంకర్, పార్వతి కూతురు ఝాన్సీ సిద్దు వివాహానికి, కామేపల్లి మండలం రేపల్లెవాడ గ్రామానికి చెందిన తేజ వత్ బలరాం నాయక్ -రామి ల కుమారుడు రమేష్ సరితా బాయ్ ల వివాహం మరియు పండితాపురం గ్రామానికి చెందిన దేరంగుల తిరపయ్య మనవరాలు సుకన్య లక్ష్మీనారాయణ వివాహం మరియు పండితాపురం గ్రామానికి చెందిన కొమ్మినేని శ్రీనివాసరావు, శిరీష ల కుమారుడైన నిరూప్ - అలేఖ్య ల వివాహ కార్యక్రమాల్లో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని అక్షింతలు వేసి, సాంప్రదాయాలు కనుగుణంగా పెద్దల ఎదుట ఒక్కరైన మీరు అన్యోన్య దాంపత్యంతో పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్,పండగ శ్రీనివాస్ యాదవ్ అంబడిపూడి సత్యనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య బత్తుల ఉపేందర్, తురక బిక్షం, జోనబోయిన పాపయ్య, కృష్ణ, నల్లపునేని వినోద రావు, బాలు కిషన్ రాము, భూక్యా నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, నరసింగుల వీరన్న చల్ల సాంబయ్య, గుగులోత్ రవి, భానోత్ వీరన్న బిచ్చు సత్తి చిట్టిబాబు, పరిమిశెట్టి సాంబయ్య,

రాములు అశోక్,మేకల మల్లికార్జున్ దాన్య, మోహన్ బత్తుల భద్రయ్య, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలి

139 మే డే సందర్భంగా ఐ ఎఫ్ టి యు పిలుపు

తొలిసమయం, ఇల్లందు.మే, 01.
కార్మికులను కట్టు బానిసత్వానికి గురిచేసే లక్ష్యంతో మతోన్మాద ఆర్ఎస్ఎస్,బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చేకార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 139వ మేడేను ఇల్లందులో ఘనంగా నిర్వహించారు. ఇల్లందు ఐఎఫ్టియు కార్యాలయంలో డి. మోహన్ రావు అధ్యక్షతన ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ప్రదర్శనగా బుగ్గ వాగు బ్రిడ్జి నుండి కొత్త బస్టాండ్ ఆటో అడ్డ వద్ద ఎల్.ధనుంజయ్ అధ్యక్షతన జరిగిన సభలో ఐ ఎఫ్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి, ఐఎఫ్టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్, తెలంగాణ ప్రగతిశీల ఆటో%డ%మోటార్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరావు, ఇల్లందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి

వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాలను నిలిపివేయాలని,కనీస వేతనం నెలకు26వేల రూపాయలు ఇవ్వాలని,ఆటో%డ%మోటార్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ఆటో కార్మికులకు 12వేల రూపాయలు ఇవ్వాలని,సింగరేణిని ప్రైవేట్ పరం చేయెద్దని, గ్రామపంచాయతీలో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.139వ మేడే సందర్భంగా కార్మికవాడల్లో డి బ్లాక్, సి హెచ్ పి,21 ఫీట్ ఏరియా సత్యనారాయణపురం,సుభాష్ నగర్, బస్టాండ్ సెంటర్, గవర్నమెంట్ హాస్పిటల్,బిబిఆర్ మిల్ అడ్డల వద్ద, ముకుందాపురం, పోలారం,కొమరారం బొజ్జయిగూడెం ఏరియాలో జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు ఏరియా కమిటీ అధ్యక్షులు డి. మోహన్ రావు,భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రావూరి ఉపేందర్ రావు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామిశెట్టి నరసింహారావు,తొగర సామెల్, జి.ఎల్.బి.కె.ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల శ్రీనివాస్, పోశం బాబు,హమాలి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పందిర్లపల్లి వీరన్న,మున్సిపల్ మాజీ కౌన్సిలర్ రేళ్ళ నాగలక్ష్మి, ,ఐ ఎఫ్ టి యు జిల్లా,ఏరియా కమిటీ నాయకులు ఆదెర్ల అంజయ్య,పల్లి సుధాకర్,డి. నూనెశ్వరరావు,టి యు ఎం చారి,గంగారపు కోటయ్య,గంట వెంకటేశ్వర్లు, ఎల్.ధనంజయ్, బి.లాలు,మహేందర్, మండల వెంకన్న,రాసాల లింగం,మండల వీరయ్య, సింగారపు శ్రీనివాస్, జి.సదయ్య,మోరే వెంకటేశ్వర్లు,రాజు లోద్,విజయ్,టీ. సర్వయ్య,పి.లక్ష్మణ్, పులిమామిడి శ్రీను, బాలు,రమేష్,డి.లాలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బట్టు నాయక్



తొలి సమయం దంతాలపల్లి మే 1
దంతాలపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు నాయక్, బానోతు నెహ్రు నీలమ్మ కూతురు వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాడు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షుడు హరికృష్ణ శంకర్ రూప్ల బానోత్ వెంకన్న మంగీలాల్ దేవి సింగ్ తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి రెడ్యా నాయక్

తొలి సమయం దంతాలపల్లి మే 1
దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం గ్రామంలో బాధిత కుటుంబాలను మాజీ మంత్రి డి ఎస్ రెడ్యా నాయక్ పరామర్శించారు. ఇటీవల స్వర్గస్తులైన ఊడువుల యాకయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నూకల వెంకటేశ్వర్ రెడ్డి ధర్మారపు వేణు గొడిశాల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

10వ వార్డులో రెపరెపలాడిన 139 వ మేడే జెండాలు

కార్మికుడికి అండ దండ ఒక ఎర్ర జెండా మాత్రమే

మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు

తొలిసమయం, ఇల్లందు.మే, 01.
కొత్తగూడెం (అర్బన్)బీ సిపిఐ.జిల్లా పార్టీ ఇచ్చిన పిలుపులో భాగంగా వాడవాడలా139 వ మేడే జెండా కార్యక్రమాన్ని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు మరియు పదో వార్డు మాజీ కౌన్సిలర్ మునిగడప పద్మ ఆధ్వర్యంలో వార్డులోని అంబేద్కర్ చమన్ వెనక, నేతాజీ బస్తి , ఇందిరమ్మ కాలనీ, నాగయ్య గడ్డ బర్మా క్యాంప్ ఐదు ప్రాంతాల్లో మే డే కార్మికుల జెండా ఆయా ప్రాంతాల్లోని సీనియర్ నాయకులు తమ్మ రాజమ్మ, మహబూబ్ అలీ, మార్తమ్మ తో జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మునిగడప వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మిక, కర్షక, సంఘటిత, అసంఘటిత కార్మికులకు అండ ,దండ ఒక ఎర్రజెండా మాత్రమేనని ఎర్రజెండా నీడలో కార్మికుల హక్కులు కాపాడుతున్నాయని ఆయన అన్నారు 1886లో చికాగో నగరంలో కార్మికుల రక్తంతో తడిచిన జెండానే ఎర్రజెండాఅని ఈ సందర్భంగా వారు ప్రజలకు తెలియజేశారు. ప్రస్తుతం కొత్తగూడెం నియోజకవర్గం ఎర్రజెండా నీడలో అభివృద్ధి చెందుతుందని మన శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారి నాయకత్వంలో ఇవాళ కొత్తగూడెం కార్పొరేషన్ గా అవతరించిందని గుర్తు చేశారు. మహిళలకు నీటి కష్టాలు ఉండొద్దని ఇంటింటికి కిన్నెరసాని మంచి నీళ్లు అందించేందుకు పనులు వేగవంతంగా కొత్తగూడెం టౌన్ లో జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భయన ఈశ్వరయ్య, అజరయ్య ,శాఖా కార్యదర్శులు తమ్మ సత్తి, సూరిమేని జనార్ధన్, తమ్మ ప్రేమ్ కుమార్, రామ్ రాకేష్, ఉపతల శ్రీను ,సుబ్బని పాపారావు, రాజు, గుంజ వెంకన్న, సుభానాలి, రాజేశ్వరరావు, తమ్మ శ్రావణ్, నసీం, భూపతి ,మేడిపల్లి కవిత, బూర వెంకటమ్మ ,పాముల రాధ, దేవపుత్ర రాజమణి , చల్ల రమ్య, నందిని, కోటేశ్వరి, బోల్లొద్దుల నిశాంత్, అక్బర్ ,మీరా, సుమంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చికాగో అమరుల స్ఫూర్తి తో కార్మికుల హక్కుల కోసం కార్మిక లోకం ప్రతిగటించాలి

కొమరారం లో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే జెండా ఆవిష్కరణ

తొలిసమయం, ఇల్లందు.మే, 01.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం కొమరారం గ్రామం లో అల్లూరి సెంటర్, చింతల గుంపు, చర్చి గుంపులో హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో మెడే సందర్భంగా ఐఎఫ్టియు జెండా జెండాలు కార్మికులు ఆవిష్కరణ చేశారు.అల్లూరి సెంటర్ లో హమాలీ నాయకుడు హచ్చ, చింతల గుంపులో నాలి సురేష్, చర్చి గుంపులో ఇర్ప నరేష్ జెండా ఆవిష్కరణ చేయగా సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఇల్లందు మండల సహాయ కార్యదర్శి కా!మోతిలాల్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వం మీద రాజిలేని పోరాటాలు చేయాలనీ, పోరాడితే పోయేది ఏమిలేదని, సంగటిత, అసంగా టీత రంగం లో కార్మికులు లక్షలాది కార్మికుల కి ఎలాంటి భద్రత,రక్షణ లేకుండా, సరైన వసతి లేకుండా పని చేస్తున్నారని, హమాలీ కార్మికుల సంక్షేమ%శీ% కోసం బోర్డు ఏర్పాటు చేయాలనీ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఐ ఎఫ్ టి యు కి ఉన్నది అని, నేడు కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలని రద్దు చేసి కేవలం 4 చట్టం గా మార్చిందని, కార్మికుల హక్కులని కాల రాసిందని, ధనవంతుల కోసం ఫ్యాక్టరీ యాజమాన్యం కోసం కార్మికుల ని కట్టుబానిసగా, ఎట్టి చాకిరీ చేసుకునే చట్టాలని చేసిందని, కార్మికుల సంక్షేమ%శీ% పూర్తి గా మరిచివేసిందని ఆవేదన వ్యక్తం చేసినారు. అందుకే కార్మికులు చీకాగో కార్మికుల ని స్ఫూర్తి గా తీసుకొని పోరాటం చేయాలనీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం హమాలీ వర్కర్స్ ఐ ఎఫ్ టి యు నాయకులు హచ్చ, నాలి సుధాకర్, జీవన్, ఈరన్న, శంకర్, మంగీలాల్, సుమన్, నాలి నరేష్, సురేష్,రామారావు,న్యూడెమోక్రసీ మండల నాయకులు మూడు మాలు, జోగా క్రిష్ణ, ఇర్ప భద్రయ్య, కుంజా నర్సయ్య, అవుదొడ్డి వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు కుంజా పాపన్న, గుగులోత్ బిచ్చ, పి వై ఎల్ నాయకుడు గుగులోత్ దేవా, ఏఐకేఎంఎస్ నాయకుడు కాంపాటి ధర్మన్న, నాగన్న, నరసయ్య, మల్లెల క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101